ఘనంగా విజయదశమి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసారి వేడుకలను కొన్ని గ్రామాల్లో సోమవారం, మరికొన్ని గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. విజయదశమి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. శమీ పూజలు, ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


జమ్మిగడ్డలో పాలపిట్టను చూపుతున్న మంత్రి జగదీష్ రెడ్డి


జమ్మిగడ్డలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు


సూర్యాపేట : మంత్రి నివాసంలో ఆయుధ పూజ..


ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి


జమ్మిగడ్డలో భక్తులకు ఆశీర్వచనం ఇస్తున్న అర్చకులు


అర్వపల్లిలో జమ్మిపూజ..


నూతనకల్‌లో..


తిరుమలగిరిలో..


మద్దిరాల : రెడ్డిగూడెంలో..


పెన్‌పహాడ్ : అనంతారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు


తిరుమలగిరిలో..


తుంగతుర్తి : కొత్తగూడెంలో..


అర్వపల్లి : బొల్లంపల్లిలో..


తుంగతుర్తిలో..


నాగారంబంగ్లాలో..


అర్వపల్లి : తిమ్మాపురం సూర్యక్షేత్రంలో..

క్లుప్తంగా

ఎన్నికల బందోబస్తు సిబ్బందికి వైద్యపరీక్షలు


వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో జనరల్ ఎలక్షన్ బందోబస్తుకు వచ్చిన కేంద్ర బలగాలకు మంగళవారం తిరుమలగిరిలో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. తిరుమలగిరిలోని పీహెచ్‌సీలో వారికి వైద్యపరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రసాద్, సీహెచ్‌ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, రవి, నర్సింహారెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

'గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తా'

అర్వపల్లి : నియోజకవర్గంపై పూర్తిగా అవగాహన ఉన్న స్థానిక నాయకుడినైన తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని బీఎల్‌ఎఫ్ అభ్యర్థి ఈదురు వీరపాపయ్య కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను కళాకారుడిగా, కమ్యూనిస్టు నాయకుడిగా చిన్ననాటి నుంచి పేదల పక్షాన నిలుస్తూ పోరాడానని చెప్పారు. తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామ కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

ఆత్మకూరు (ఎస్) : సర్దార్ సర్వాయి పాపన్న యూత్ నెమ్మికల్ గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపగాని సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పలస వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా మడ్డి మహేష్ గౌడ్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా బెల్లంకొండ మహేష్, తండు మహేష్, బత్తిని మహేష్, గౌరవ సలహాదారులుగా గొప్పగాని సతీష్, జక్రిపోతుల సైదులు, బత్తిని రాంబాబు, గోపగాని అనిల్, మడ్డి లక్ష్మణ్, కొండ కాశయ్య, మడ్డి హరీష్ ఎన్నికయ్యారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి పరామర్శ

అర్వపల్లి : కొమ్మాల గ్రామపంచాయతీ సిబ్బంది బొల్లెద్దు సాయిలు అనారోగ్యానికి గురికావడంతో మంగళవారం జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గంగదెరి శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, వల్లపు శేఖర్, గడ్డం సైదులు, కుదురుపాక ఉదయ్, అర్జున్, రవి, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం మానుకోవాలి


మాట్లాడుతున్న నకిరేకంటి వెంకన్న

పెన్‌పహాడ్ : వట్టి జానయ్య సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్న ఎస్సీలు డబ్బులు తీసుకొని పార్టీలో చేరుతున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి దుష్ప్రచారం చేయడం మానుకోవాలని నియోజకవర్గ అధ్యక్షుడు నకిరేకంటి వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బీంపంగి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన రాజ్యాధికార యాత్ర నేటితో 300రోజులు పూర్తి చేసుకుందని, బహుజనుల రాజ్యం రావడానికి ఇదో శుభపరిణామం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఎందరో బహుజన సమాజ్ పార్టీలో చేరుతుంటే జీర్ణించుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్, బీఎస్పీ నాయకులు రణపంగ శ్రవణ్‌పూలే, ఒగ్గు వెంకన్న, ప్రభాకర్, రాజేష్, కొండమీది బుచ్చిబాబు, మచ్చ నరేష్, బీంపంగి మురళి, మామిడి వెంకటేశ్వర్లు, వినయ్, శాంసన్, దిలీప్, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, ఉదయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఉమ్మ డి నల్లగొండ జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మారపాక రాములు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు నల్లగొండకి వెళ్లాలంటే నేరుగా బస్సు సౌకర్యం లేదని చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లి అక్కడి నుంచి నల్లగొండకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు లోనుకావాల్సి వస్తోందని చెప్పారు. తుంగతుర్తి నుంచి అర్వపల్లి మీదుగా జాజిరెడ్డిగూడెం రూట్లో నల్లగొండకు బస్సు సౌకర్యం కల్పిస్తే 30కి.మీ దూరం తగ్గుతుందన్నారు. ఈ రూటు సర్వే జరిపి బస్సును ప్రారంభించాలని కోరారు.

ఒక్క ఫోన్‌కాల్‌తో స్పందించిన మంత్రి

- అనారోగ్యం బారిన పడిన మహిళకు బాసట

సూర్యాపేట : ఓ మహిళ ఛాతిలో నొప్పితో ఆస్పత్రికి పోవాలని ఆటో కట్టుకొని పట్టణంలోకి ప్రవేశించింది. దసరా కావడంతో పట్టణంలో ఏ ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేరు. చివరగా కొత్త బస్టాండ్ సమీపంలో ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ అందుబాటులో ఉన్నాడు. త్వరగా ఆ మహిళను జాయిన్ చేయించుకుని చికిత్స ప్రారంభించారు. గతంలో ఆ మహిళకు గుండెకు స్టంట్‌లు పడ్డాయి. ఆ మహిళకు బీపీ చూస్తే 200 స్థాయి దాటింది. గతంలో ఆమె గుండెకు సంబంధించిన చికిత్స పొంది ఉండడంతో ఆ విభాగానికి సంబంధించిన డాక్టర్‌ని సంప్రదించాలని డాక్టర్ చెప్పాడు. అయితే దసరా పండుగ కావడంతో సూర్యాపేటలో ఉన్న ఇద్దరు కార్డియాలజిస్టులు అందుబాటులో లేరు.

కాల్ చేస్తే..

అత్యవసరంగా కార్డియాలజిస్టు అవసరం కావడంతో ఆ మహిళ కుమారుడు (మెడికల్ కళాశాలలో ఎవరైనా కార్డియాలజిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని) రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డికి ఫోన్ చేశాడు. అంతేకాక వివరాలను ఫోన్ మెసేజ్ పెట్టారు. వెంటనే మంత్రి ఫోన్ చేశారు. జరిగిన విషయం చెప్పగా మంత్రి స్పందించి డాక్టర్ల కోసం ఆరా తీశారు. పండుగ కారణంగా డాక్టర్లు అందుబాటులో లేరని చెప్పారు. సూర్యాపేట మెడికల్ కళాశాలలో ఎవరైనా అందుబాటులో ఉన్నారా అని మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కనుక్కున్నారు. డాక్టర్ కందుల శ్రీరామ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కార్డియాలజిస్టులు అందుబాటులో లేనికారణంగా సంబంధిత పేషెంట్‌కి తెల్లవారుజాము దాకా పర్యవేక్షణలో వైద్య సేవలను అందించాలని మంత్రి కోరారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రేమేందర్‌రెడ్డి

ఆత్మకూరు (ఎస్) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆరింపుల దానియల్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయి కుటుంబ పాలన చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి సంద్యాల సైదులు, పీఏసీఎస్ డైరెక్టర్ ఎండీ అస్లం, తండు లింగయ్య, తుడి సారయ్య, మాదగోని గిరి, పంతం లింగయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి


జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటునందించాలని యోగాచార్య అవార్డు గ్రహీత, ఉపాధ్యాయుడు డాక్టర్ పగిళ్ల సైదులు కోరారు. జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు, యువకులు మంగళవారం శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలోని పిచ్చిచెట్లను, కంపచెట్లను, రాళ్లను తొలగించి శుభ్రం చేశారు. తమ సొంత ఖర్చులతో డోజర్‌ను ఏర్పాటు చేసి ఆవరణలోని మట్టి కుప్పలను తొలగించారు. అలాగే భూమిని చదును చేయించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్‌శాఖ అధికారి నర్సింగ రమేష్, ఉపాధ్యాయుడు బింగి శ్రీశైలం, పూర్వ విద్యార్థులు దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, తాటిపాముల జలేందర్, శిగ నసీర్‌గౌడ్, చింతల వీరయ్య, గండమల్ల యల్లయ్య, ఆడెపు లక్ష్మణ్, బూడిద యోగి, కుంభం బన్ని, తాటికొండ సతీష్, నిమ్మల హరికృష్ణ, రింగు నరహరి, డి. నాగరాజు, ఎస్. సైదులు, వల్లాల కోటి, పి.కంట్లం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రధాన రహదారి


అర్వపల్లి-కొమ్మాల మధ్య ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు, పెరిగిన కంప చెట్లు

- అర్వపల్లి-కొమ్మాల రహదారిపై మలుపుల్లో కనిపించని సూచిక బోర్డులు
- కంపచెట్లతో అల్లుకుపోయిన దారి
- బీటీ రెన్యువల్ చేయాలని ప్రజల వినతి

అర్వపల్లి : మూడు మండలాల ప్రజలు రాకపోకలు సాగించే అర్వపల్లి-కొమ్మాల రహదారి తొమ్మిది కిలోమీటర్లకు గాను ఈ రోడ్డుపై సుమారు 30 మూలమలుపులు ఉన్నాయి. ఈ మలుపుల వద్ద రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల వద్ద ఎదురెదురుగా వాహనాలు వెళ్లే సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఈ రోడ్డు పలుచోట్ల కంపచెట్లతో అల్లుకుపోయింది.

బీటీ రెన్యువల్ చేయాలని వినతి..


కాసర్లపహాడ్ శివారులో..

ప్రమాదాలు జరగకుండా చూడాలి



అర్వపల్లి-కొమ్మాల రహదారిపై ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. మూలమలుపుల వద్ద ప్రమాదాలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలి. అలాగే కంపచెట్లను తొలగించాలి. బీటీ రెన్యూవల్ పనులను వెంటనే చేపట్టాలి.

– బౌరోజు ఉపేందర్, కొమ్మాల

అర్వపల్లి నుంచి కొమ్మాల వరకు పలుచోట్ల బీటీ దెబ్బతిని గుంతలమయమైంది. ఈ రహదారిపై జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, నూతనకల్ మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనచోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఈ రహదారిపై మూలమలుపుల వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని, కంపచెట్లు తొలగించి బీటీ రెన్యూవల్ చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నడిరోడ్డుపై గుంత

జాజిరెడ్డిగూడెం-తుంగగూడెం రూట్లోని కేశవపురం చెరువు సమీపంలో బీటీ రోడ్డు మధ్య పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. ఈ గుంత వద్ద వాహనచోదకులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


రోడ్డుపై ఏర్పడిన గుంత

వాడవాడలా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర


సూర్యాపేట రూరల్ : తాళ్లఖమ్మంపహాడ్‌లో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


నూతనకల్ : చిల్పకుంట్లలో..


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..


తిరుమలగిరిలో..


మద్దిరాల : కుక్కడంలో..


నాగారం : మాచిరెడ్డిపల్లిలో..

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం దుర్గామాత శోభాయాత్రలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాల శివారులోని చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పేర్ల సైదులు, బొమ్మగాని సైదులు, ఉప్పోజు వీరాచారి, నవీన్, శ్రీనివాస్, కోటేశ్వరి, మల్లీశ్వరి, హేమలత, రమణ, రజియా, చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : తాళ్లఖమ్మంపహాడ్‌లో శ్రీదుర్గా యూత్ ఆధ్వర్యంలో మంగళవారం దుర్గామాత శోభాయాత్ర ప్రారంభించారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు కొనసాగాయి. మంగళవారం అమ్మవారి నిమజ్జన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో దుర్గామాత శోభయాత్రను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు.

అర్వపల్లి: తిమ్మాపురంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా దుర్గామాత విగ్రహాన్ని గ్రామంలో శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.


పెన్‌పహాడ్ : అనంతారంలో దుర్గామాత ఊరేగింపు..


అర్వపల్లి : తిమ్మాపురంలో..

బహుజన రాజ్యాధికారం కోసమే యాత్ర

భానుపురి : బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను తెలిపారు. బహుజన రాజ్యాధికార యాత్ర 300 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీఎస్పీ టౌన్ అధ్యక్షుడు గట్టు గోపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు నకిరేకంటి వెంకన్న, జిల్లా జనరల్ సెక్రటరీ స్టాలిన్, జిల్లా కోఆర్డినేటర్ దాసరి రాములు, టౌన్ ఇన్‌చార్జ్ పిడమర్తి ఉపేందర్, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షుడు జీడి వెంకన్న, నియోజకవర్గం కోశాధికారి దైద సాగర్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

ఆర్థికసాయం అందజేత

కోదాడ రూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండకి చెందిన షేక్ మజీద్ మరణించడంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దీంతో కొమరబండ జెడ్పీహెచ్‌ఎస్‌లో 1997–98 విద్యా సంవత్సరంలో మజీద్‌తో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.21,500 లు పోగు చేసి మంగళవారం మిత్రుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మామిడి రామారావు, ఉపేందర్, దాసరి జయసూర్య, బత్తుల లింగరాజు, పసుపులేటి అంజిబాబు, కృష్ణ, ధనమూర్తి పాల్గొన్నారు.

విశ్వరూప సభ కరపత్రం ఆవిష్కరణ

మునగాల : ఎస్సీ వర్గీకరణ సాధనకు హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వచ్చే నెల 7వ తేదీన నిర్వహించబోయే మాదిగల విశ్వరూప బహిరంగ సభ (చలో హైదరాబాద్)ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి మాదిగ కోరారు. మంగళవారం మండలంలోని కలకోవలో చలో హైదరాబాద్ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 26న సూర్యాపేటలోని పదవ వార్డులో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నందున ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ, నాయకులు పాతకొట్ల నాగరాజు, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మునగలేటి వెంకన్న, మునగలేటి నాగయ్య, సొంపంగు గోపి, సోమయ్య, కోటయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.